## శుభాకాంక్షలు



సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 8 : టీఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయంలో సీఎం రేవంత్‌రెడ్డిని సంఘం అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణ గౌడ్, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ, నాయకులు పర్వతాలు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన పొన్నం ప్రభాకర్‌గౌడ్, జూపల్లి కృష్ణారావులను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్జీవో కేంద్ర సంఘం నాయకులు కొండల్ రెడ్డి, ఉమాదేవి, టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ కార్యదర్శి ఎస్.విక్రమ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కోశాధికారి బాలరాజ్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, సభ్యులు ఖాలేద్ అహ్మద్, వైదిక్ శస్త్ర, బి.శంకర్, శ్రీధర్, ముఖీం ఖురేషి, వహీద్, ఇతర యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.




సీఎంగా బాధ్యతలు స్వీకరించిన ఎ. రేవంత్‌రెడ్డిని శుక్రవారం టీపీసీసీ నాయకులు సుధీర్‌కుమార్ తివారి, దుర్గేష్‌సింగ్ హజారి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మందడి అనిల్ కుమార్ యాదవ్, నాయకులు ఉన్నారు. **- అబిడ్స్, డిసెంబర్ 8**

## స్కాలర్‌షిప్ విడుదల చేయాలి



పెండింగ్‌లో ఉన్న ఐదువేల కోట్ల రూపాయల స్కాలర్‌షిప్ నిధులను విడుదల చేయాలని నూతన ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షుడు ఎ.రాజేశ్వర్‌యాదవ్ ఆధ్వర్యంలో సీఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపి వినతి పత్రం సమర్పించారు. సీఎం కలిసిన వారిలో రవి కుమార్, సాయివర్ధన్ ఉన్నారు. **- రవీంద్రభారతి, డిసెంబర్ 8**



మంత్రి భట్టి విక్రమార్కను బంజారాహిల్స్‌లోని ఆయన ని వాసంలో శుక్రవారం ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ బి.నాగేందర్, ఆర్ఎంవో ఎండీ రఫీ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. **- సుల్తాన్‌బజార్, డిసెంబర్ 8**



పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా నియమించినందుకు గాను బీసీ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్‌కుమార్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి కె.రాములు మంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీసీల సమస్యలు పరిష్కరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌గౌడ్‌కు బీసీ సమాజం తరుపున శుభాకాంక్షలు తెలిపారు. **- రవీంద్రభారతి, డిసెంబర్ 8**

# ఎన్‌సీసీ క్యాడెట్లకు ర్యాంకులు ప్రదానం



సైఫాబాద్ సైన్స్ కళాశాల నుంచి జాతీయస్థాయిలో ఉత్తమప్రతిభ కనబర్చి ర్యాంకులు పొందిన ఎన్‌సీసీ క్యాడెట్లతో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్‌నాయక్, వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ నరేశ్

సుల్తాన్‌బజార్, డిసెంబర్ 8 : విద్యార్థులకు విద్యతో పాటు ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లో రాణించేందుకు ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు సైఫాబాద్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జె లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం మాసాబ్‌ట్యాంక్‌లోని కళాశాల ఆవరణలోని 3 తెలంగాణ బెటాలియన్ కంపెనీ (16 సైఫాబాద్ సైన్స్ కళాశాల) ఎన్‌సీసీ కార్యాలయం వద్ద నిర్వహించిన ఎన్‌సీసీ ర్యాంకుల వేడుకల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పలు ప్రదర్శనల్లో ఎన్‌సీసీ క్యాడెట్లుగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ర్యాంకులను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పోలీసులు, ఆర్మీ జవాన్లకు ఇచ్చే ర్యాంకుల తరహాలోనే ఎన్‌సీసీ క్యాడెట్లకు ర్యాంకులు కేటాయించారని అన్నారు. ర్యాంకులు అందుకున్న వారు తోటి ఎన్‌సీసీ క్యాడెట్లకు సుపీరియర్‌గా ఉంటూ వారిని ఎన్‌సీసీలో మరింత నైపుణ్యమైన శిక్షణ తీసుకునే విధంగా తోడ్పాటునందించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నవనీత, ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ పల్లాటి నరేశ్, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు డాక్టర్ అరవింద్, డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కోటేశ్వర్ పాల్గొన్నారు.



ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డికి తెలంగాణ మెడికల్ అండ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ హెచ్-1 రాష్ట్ర అధ్యక్షుడు కర్నాటి సాయిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం కోఠిలోని డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలోని సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. జీవో 142ను రద్దు చేయడంతో పాటు జీవో 317లో నష్టపోయిన ఉద్యోగుల బాధలను తీర్చేలా చూడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర చీఫ్ అసోసియేట్ ప్రెసిడెంట్ జి.రాజశేఖర్, ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర్‌రావు, భద్రాద్రి అధ్యక్షులు రాంప్రసాద్, ఆప్తాల్మిక్ ఆఫీసర్ కె.రమేశ్ పాల్గొన్నారు. **- సుల్తాన్‌బజార్, డిసెంబర్ 8**



కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్‌ను శుక్రవారం జలమండలి అధికారులు సన్మానించారు. కార్యక్రమంలో డీజీఎం జవహర్ ఆలీ పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, డిసెంబర్ 8**



మల్లేపల్లి డివిజన్‌లో శుక్రవారం నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజిద్ హుస్సేన్ పర్యటించారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని ప్రజలతో స్థానిక సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి జాఫర్‌ఖాన్, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. **- మెహిదీపట్నం, డిసెంబర్ 8**

## మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం..



మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కార్పొరేటర్ బోయిని దర్శన్ అన్నారు. శుక్రవారం జియాగూడ ప్రధాన రహదారిలో పురానాపూల్ నుంచి ఓల్డ్ టూ జె బస్‌స్టాప్ వరకు చేపట్టాల్సిన పనులపై స్థానికులతో చర్చించారు. జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులతో పర్యటించి సీవరేజీ, నూతన పైపులైన్ల ఏర్పాటుకు కార్యాచరణ సి ద్ధం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ...పురానాపూల్ చౌరస్తా నుంచి వెంకటేశ్వర నగర్ వరకు హెవీ సీవరేజీ పైపులైన్ పనులు చేపట్టామని, నిధుల కారణంగా నిలిచిన పనులను మళ్లీ వెంకటేశ్వరనగర్ నుంచి శ్రీరంగనాథ స్వామి ఆలయం వరకు పనులు చేపడుతామని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేందర్ డెగాన్, సత్యనారాయణ పాల్గొన్నారు. **- జియాగూడ, డిసెంబర్ 8**

## అందుబాటు ఉంటూ సమస్యలు పరిష్కరిస్తా..



అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం నగరానికి వచ్చిన ఎమ్మెల్యేను తెలంగాణ మేరు యువజన సంఘం అధ్యక్షుడు, ఓబీసీ సెల్ సీనియర్ ప్రధాన కార్యదర్శి పొల్కం శ్రీనివాస్ సన్మానించా రు. కరోనా సమయంలో నిత్యావసరాలు పంపిణీ చేశామని సేవలను గుర్తించి గెలిపించిన ఆలేరు ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. పొల్కం శ్రీనివాస్ మాట్లాడుతూ.. వెనకబడిన తరగతికి చెందిన ఐలయ్యను ఆదరించి గెలిపించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శంకర్, వెన్ను శివకుమార్, పొల్కం వినయ్ రాజ్ పాల్గొన్నారు. **- అబిడ్స్, డిసెంబర్ 8**



నూతనంగా ఏర్పడిన ప్రభుత్వానికి తెలంగాణ 1969 ఉద్యమకారులు సంఘీభావం ప్రకటించారు. శుక్రవారం నాంపల్లిలోని గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. ఉద్యమకారులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన విధంగా ఉద్యమకారులకు 250 గజాల స్థలం, రూ.25 వేల పెన్షన్, అమరుల కుటుంబాలకు రూ.25 లక్షలతో పాటు ఒకరికి ఉద్యోగం, హెల్త్ కార్డులు, ఉచిత బస్సు సౌకర్యం అమలు పరిచేందుకు కృషి చేయాలన్నారు. తొలిదశ తెలంగాణ ఉద్యమకారులకి నూతన ప్రభుత్వం అండగా ఉండాలని వారు కోరారు. **- తెలుగుయూనివర్సిటీ, డిసెంబర్ 8**

## అయ్యప్ప మాలధారులకు భిక్ష ప్రారంభం



సంకట హరణ అయ్యప్ప సేవా సంఘం ఆధ్వర్యంలో భిక్ష ప్రారంభమైంది. గోడేకిఖబర్ పాన్‌మండి రోడ్‌లోని భారత్ కమ్యూనిటీ హాల్‌లో 13ఏండ్లుగా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు భిక్ష ఉంటుందని, జనవరి 10 వరకు కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మాజీ కార్పొరేటర్ జి.ముఖేశ్‌సింగ్ భిక్ష కార్యక్రమంలో పాల్గొని మాలధారులకు వడ్డించారు. మొదటి రోజు 400 వరకు అయ్యప మాలధారులు పాల్గొనగా వారికి భిక్ష ఏర్పాటు చేశారు. **- అబిడ్స్, డిసెంబర్ 8**

**In the Court of the**
**XX ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS At Hyderabad**
**I.□. No. 305 of 2023**
**in**
**O.S. No. 1247 of 2023**

Between
B. Pandu ...Petitioner/Plaintiff
And
B. Krishna Yadav and three others ...Respondents/Defendants

**NOTICE**

To
1. B. Krishna Yadav, s/o. late Babaiah 18-3-709/2/A, Outside Lal Darwaja Hyderabad (R-1)
2. B. Shankar Yadav, s/o. late Babaiah 18-3-709/2/□, Outside Lal Darwaja Hyderabad (R-2)
3. B. Kanna, s/o. Krishna Yadav 18-3-709/2/A, Outside Lal Darwaja Hyderabad (R-3)

Whereas the above named petitioner filed the above suit, O.S. No. 1247 of 2023, against you and another for a decree of perpetual injunction in respect of the suit schedule property and moved a petition in IA No.305/2023 for an injunction pending disposal of the suit;

Please take notice that the above IA No. 305/2023 stands posted to 21.12.2023 for hearing. You are required to appear in the Hon'ble Court at 10-30 a.m. on 21.12.2023 in person or through an advocate; failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT//
Sd/- **K.VENKATESWARLU,** Advocate,
2-43/A/2, Sai Nagar, Chaitanyapuri,
Hyderabad-500060.

**In the Court of the**
**XX ADDITIONAL JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS At Hyderabad**
O.S. No. 1247 of 2023

Between
B. Pandu ...Plaintiff
And
B. Krishna Yadav and three others ...Defendants

**NOTICE**

To 1. B. Krishna Yadav, s/o. late Babaiah 18-3-709/2/A, Outside Lal Darwaja Hyderabad (D-1)
2. B. Shankar Yadav, s/o. late Babaiah 18-3-709/2/A, Outside Lal Darwaja Hyderabad (D-2)
3. B. Kanna, s/o. Krishna Yadav 18-3-709/2/A, Outside Lal Darwaja Hyd(D-3)

Whereas the above named plaintiff filed the above suit, O.S. No. 1247 of 2023, against you and another for a decree of perpetual injunction in respect of the suit schedule property;

Please take notice that the above suit stands posted to 21.12.2023 for your appearance. You are required to appear in the Hon'ble Court at 10-30 a.m. on 21.12.2023 in person or through an advocate; failing which, the matter will be heard and decided in your absence.

// BY ORDER OF THE COURT//
Sd/- **K. VENKATESWARLU,** Advocate,
2-43/A/2, Sai Nagar, Chaitanyapuri,
Hyderabad-500060.